

**3.5 లక్షల కోట్ల సంపద ఆవిరి**

టారిఫ్ భయాలతో కుప్పకూలిన సూచీలు
సెన్సెక్స్ 1,390, నిఫ్టీ 354 పాయింట్ల పతనం
› 8


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 2.4.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 277 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

పంచమి

బుధవారం, సూర్యోదయం: 6-10, సూర్యాస్తమయం: 6-29. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: పంచమి రాత్రి 11-50 వరకు. నక్షత్రం: కృత్తిక ఉదయం 8-50 వరకు, తదుపరి రోహిణి. వర్జ్యం: రాత్రి 11-32 నుంచి రాత్రి 1-02 వరకు. రాహుకాలం: పగలు 12-19 నుంచి పగలు 1-51 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-55 నుంచి పగలు 12-44 వరకు. అమృతకాలం: ఉదయం 6-39 నుంచి ఉదయం 8-06 వరకు. పునర్ అమృతకాలం తెల్లవారుజామున 4-04 నుంచి తెల్లవారుజామున 5-33 వరకు.



ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ నిర్వహించనున్న నేపథ్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్యనేతలు పార్టీ అధినేత కేసీఆర్‌తో ఎర్రవెల్లి నివాసంలో సమావేశమయ్యారు. సభ నిర్వహణ, ఏర్పాట్లపై చర్చించారు. రజతోత్సవ మహాసభ బాధ్యతలను తమ జిల్లాకు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎల్కతుర్తి వద్ద 1,213 ఎకరాల స్థలాన్ని మహాసభ నిర్వహణ కోసం తీర్చిదిద్దుతున్నామని వారు వివరించారు. ఏర్పాట్లకు సంబంధించి అధినేత నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారితోపాటు వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, రాష్ట్రస్థాయి ముఖ్యనేతలు పాల్గొన్నారు. › 2

# గ్రోక్ చెప్పిన 'గ్రోత్' స్టోరీ

## కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రగతి పరుగులు




- గణనీయంగా పెరిగిన జీఎస్డీపీ, తలసరి
- అభివృద్ధికి ఇరుసుగా మారిన హైదరాబాద్
- కాళేశ్వరం, రైతుబంధుతో సాగు బాగు
- సుస్థిరమైన ప్రభుత్వం ఉండటంతో వేగవంతంగా సంస్కరణల అమలు

హైదరాబాద్, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): 'కేసీఆర్ పాలనలో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందింది.. ముఖ్యంగా ఆర్థిక వృద్ధిలో పరుగులు పెట్టింది'.. ఎందరో ఆర్థిక నిపుణులు, రాజకీయ విశ్లేషకులు చెప్పిన, చెప్తున్న ఈ మాటను ఇప్పుడు ఏఐ చాట్ బాట్ 'గ్రోక్' కూడా నిర్ధారించింది. 2014-2024 వరకు తెలంగాణ ఆర్థిక రంగం రెట్టించిన ఉత్సాహంతో పరుగులు పెట్టిందని స్పష్టం చేసింది. కొందరు ఔత్సాహికులు 'ఎక్స్'లో ప్రశ్నలు అడగగా.. పదేండ్ల కేసీఆర్ పాలనలో సాధించిన




ఆర్థిక విజయాలను గ్రోక్ వివరించింది. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధికి కారణాలను వివరించాలని ఓ నెటిజన్ కోరగా.. తెలంగాణలో వివిధ రంగాల సమ్మిళిత అభివృద్ధి జరిగిందని గ్రోక్ తెలిపింది. తద్వారా తెలంగాణ అభివృద్ధి దేశానికి ఒక మోడల్‌గా నిలిచిందని పేర్కొన్నది. ఓవైపు › 2వ పేజీలో

## ఉల్లాసంగా మంత్రులు



ఎండుతున్న పంటలు.. రైతన్నల ఆత్మహత్యలు.. అందని తాగునీళ్లు.. మహిళలపై లైంగికదాడులు.. అదుపు తప్పుతున్న శాంతిభద్రతలు.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళనలు.. గురుకులాల్లో సమస్యలు.. కుప్పకూలిన రియల్ ఎస్టేట్.. ఇప్పుడు రాష్ట్రంలో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న సమస్యలివి. రేపటి రోజున భవిష్యత్తు ఎట్లుంటదో తెల్వని స్థితిలో జనం కొట్టుమిట్టాడుతుండగా.. దీనికి భిన్నంగా రాష్ట్ర మంత్రులు ఉల్లాసంగా, జోకులేసుకుంటూ విరగబడి నవ్వుతున్న వీడియో ఒకటి ఆసక్తికరంగా మారింది. మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఇష్టాగోష్ఠి తర్వాత ముఖ్యమంత్రి రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, దుద్దిళ్ల, జూపల్లి విరగబడి నవ్వుతున్న దృశ్యాల వీడియో ఒకటి వైరల్ అయ్యింది. మరో మంత్రి సీతక్క స్వయంగా ఈ వీడియోను చిత్రీకరించడం విశేషం.

## ఉద్వేగంలో విద్యార్థులు



# అట్టుడుకుతున్న హెచ్‌సీయూ

- రేవంత్ సర్కార్‌పై విద్యార్థుల పోరుబాట › 5
- జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు
- మద్దతుగా సకల జనులు, పౌరసమాజం
- బీఆర్ఎస్, బీజేపీ ముఖ్యనేతల హౌస్ అరెస్ట్
- వర్సిటీకి పార్టీలు, ప్రజాసంఘాల నేతలు
- అదుపులోకి తీసుకొని స్టేషన్లకు తరలింపు
- 'సేవ్ హెచ్‌సీయూ'కు దేశవ్యాప్తంగా మద్దతు

## 400 ఎకరాల కేటాయింపు చట్టవిరుద్ధం

- కంచె గచ్చిబౌలి భూములపై మరో పిల్
- నేడు విచారణ చేపట్టనున్న హైకోర్టు › 5




మొన్న.. పర్యావరణ పరిరక్షణపేరుతో అనేక మంది పేదల ఇండ్లను బుల్డోజర్లతో కూలగొట్టింది ప్రభుత్వం. నిన్న.. అభివృద్ధి పేరుతో, వాళ్లే చెప్పినట్టు 'తొండలు గుడ్లు పెట్టని' గిరిజన గూడేల వెంటబడింది ప్రభుత్వం. నేడు.. అరుదైన జీవజాలానికి ఆవాసమైన భూములను ధ్వంసం చేస్తూ సామూహిక హననానికి దిగింది ప్రభుత్వం. దీనికి కాంగ్రెస్ చెప్తున్న పేరు అభివృద్ధి! ఇది ప్రభుత్వమా? బుల్డోజర్ కంపెనీయా? మీరు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధా? రియల్ ఎస్టేట్ ఏజెంటా?

.... ఇదీ సీఎం రేవంత్‌కు కేటీఆర్ వేసిన ప్రశ్న!

# భట్టి చెప్పిన వట్టి ముచ్చట



అభివృద్ధి పేరుతో చేస్తున్నది ఓ పిచ్చితనం.. దయచేసి ఎవరైనా దీన్ని ఆపండి.. - ప్రముఖ పొలిటికల్ కార్టూనిస్ట్ సతీశ్ ఆచార్య



ఇది ఎంతమాత్రం ఆమోదనీయం కాదు. రాహుల్‌గాంధీ వెంటనే చర్యలు తీసుకోవాలి. తెలంగాణలో జరుగుతున్న విధ్వంసాన్ని ఆపాలి. - ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్‌రాఠీ



ప్రకృతికి వ్యతిరేకంగా సాగుతున్న ఈ అరాచకకాండ ఎంతమాత్రం సరికాదు. - సినీనటుడు ప్రకాశ్‌రాజ్

గల్లీ నుంచి మొదలుకొని ఢిల్లీ దాకా ప్రతి ఒక్కరు సెంట్రల్ వర్సిటీ భూముల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తున్నారు. పచ్చటి భూముల పరిరక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న రణానికి మద్దతు పలుకుతున్నారు. కానీ, ఈ విద్యార్థులు ఘనత వహించిన మంత్రి పొంగులేటికి పెయిడ్ బ్యాచ్‌లా కనిపించారు. 'విద్యార్థుల ముసుగులో ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నరు.. వాళ్లు స్టూడెంట్స్‌కాదు.. పేమెంట్ బ్యాచ్' అని మంత్రి వ్యాఖ్యానించారు.

**ఎవరు పేమెంట్ బ్యాచ్?**

అర్ధరాత్రి విధ్వంసానికి అల్లకల్లోలమై అరుస్తున్న జింకలా? రోదిస్తున్న నెమళ్లా? గగ్గోలు పెడుతున్న పక్షులా? కూలుతున్న వృక్షాలా? ఆ ఘోరాన్ని చూసి గుండెరగిలి ఉద్యమిస్తున్న విద్యార్థులా?

- 1969లో యూనివర్సిటీకి 2,253 ఎకరాలు కేటాయింపు
- భూమి హక్కుపత్రాలు అప్పగించకుండా కాంగ్రెస్ మోసం
- వర్సిటీ భూములను పంచిపెట్టిన ఉమ్మడిరాష్ట్ర పాలకులు
- పరాకాష్ఠగా నాటి చంద్రబాబు ప్రభుత్వం భూపందేరం
- 400 ఎకరాలను ఐఎంజీ భారత్‌కు అప్పగించిన బాబు
- ఆనాడే వ్యతిరేకిస్తూ సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల ఆందోళన
- దీంతో గోపన్‌పల్లిలో 397 ఎకరాలు వర్సిటీకి అప్పగింత
- అందులో 306 ఎకరాలు లాక్కున్న మన్మోహన్ సర్కారు
- ఇక వర్సిటీకి ఇచ్చిన భూమి ఏదని ప్రశ్నిస్తున్న విద్యార్థులు

హైదరాబాద్, ఏప్రిల్ 1(నమస్తే తెలంగాణ) : డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కలిసి మంగళవారం మీడియా సమావేశంలో చెప్పిన వివరాలను పరిశీలిస్తే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కాంగ్రెస్ చేసిన ద్రోహం తేటతెల్లమవుతున్నది. 'హెచ్‌సీయూ మా కాంగ్రెస్ బ్రాండ్! ఇందిరాగాంధీ హయాంలో దాన్ని ఏర్పాటు చేసినం. 2,320 ఎకరాల స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించింది' అని మంత్రులు సెలవిచ్చారు. మరోవైపు 'హెచ్‌సీయూ భూములకు ఇప్పటివరకు హక్కు పత్రాలు లేవు. యూనివర్సిటీ నుంచి గాని, విద్యార్థుల నుంచి గాని మాకు వినతిపత్రం ఇస్తే.. హక్కు పత్రాలు అందిస్తం' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అంటే.. ఇందిరాగాంధీ హయాంలో 2,253 ఎకరాల కేటాయింపు అనేది నామమాత్రమేనని తేలిపోతున్నది. దీంతో ఉమ్మడి పాలకులు అవసరం వచ్చినప్పుడల్లా హెచ్‌సీయూ భూములకు ఎసరు పెట్టారు. వివిధ సంస్థలకు ఆ భూములను కేటాయిస్తూ వర్సిటీ విస్తీర్ణాన్ని కుదిస్తూ వచ్చారు. చంద్రబాబు › 4వ పేజీలో


## 'కంచె' వేసింది కేసీఆరే

- ఆ భూములపై 2006 నుంచీ సాగుతున్న కేసు
- పదేండ్లు బీఆర్ఎస్ సర్కారు న్యాయపోరాటం
- ఎట్టకేలకు 2024 మార్చి 7న హైకోర్టు తీర్పు
- రేవంత్ సర్కారు వచ్చింది 4 నెలల ముందే..!
- 4 నెలల్లోనే అంతా తామే చేసినట్టు అబద్ధాలు
- వాస్తవాలను దాచి బీఆర్ఎస్‌పై విషప్రచారం › 5

## ఢిల్లీకి రేవంత్ 41వ సారి › 8

## జానారెడ్డి లేఖతో ఎవరికి చెక్?

క్యాబినెట్ విస్తరణపై అధిష్ఠానానికి లెటర్ › 8






**పంట ఎండి.. కడుపు మండి..**



నీళ్లు అందక కండ్ల ముందే పంట ఎండిపోతుండటంతో ఓ గిరిజన రైతు కడుపు మండింది. కన్నీటి పర్యంతమవుతూ పంటకు ఇలా నిప్పుపెట్టాడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామానికి చెందిన గుగులోత్ గోర్యా.

# ఒక్క ఎకరమూ ఎండలేదట!

- ఎండిపోయిన పంటలను పరిగణనలోకి తీసుకోబోరట
- మరి, ఎండిన పంట గతేంది?
- అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలపైనా అదే నిర్లక్ష్యం
- పది రోజులైనా పూర్తికాని సర్వే

## వాస్తవాలను వదిలేసి వ్యవసాయ శాఖ వితండవాదన

హైదరాబాద్, ఏప్రిల్ 1(నమస్తే తెలంగాణ): సాగునీళ్లు కరువై పంట పొలాలు నెర్రెలుబారుతుంటే, పచ్చని పంటలు పశువులకు మేతగా మారుతుంటే, ఇవేవీ వ్యవసాయ శాఖకు కనిపించడం లేదు. రాష్ట్రంలో ఒక్క ఎకరం పంట కూడా ఎండలేదంటూ వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించినట్టు తెలిసింది. గతంలో సుమారు లక్ష ఎకరాలు ఎండిపోయినట్టు నివేదిక రూపొందించిన వ్యవసాయ శాఖ, ఇప్పుడు ఆ నివేదికను పక్కనపెట్టి ఒక్క ఎకరం కూడా ఎండలేదంటూ మరో కొత్త నివేదికను తయారుచేసినట్టు సమాచారం. కానీ, క్షేత్రస్థాయిలో వాస్తవాలు విరుద్ధంగా ఉన్నాయి. సాగునీళ్లు కరువై లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. పంటలను కాపాడుకునేందుకు › 13వ పేజీలో

## మళ్లీ పెరిగిన మందుల ధరలు › 7

- డయాబెటిస్, పెయిన్ కిల్లర్స్, గుండెజబ్బులు సహా జాబితాలో 900 రకాల మందులు
- 1.74 శాతం పెంచినట్టు ఎన్‌పీపీఏ ప్రకటన

## ఏపీ కంటే తెలంగాణలో పెన్షన్లు తక్కువ

- ధనిక రాష్ట్రమైనా పింఛన్ పెంచలేదు
- 10 లక్షల కోట్ల అప్పున్నా సంక్షేమ పథకాలు అమలు: ఏపీ సీఎం బాబు › 3

## హైవే ఎక్కితే బాదుడే

- దేశవ్యాప్తంగా 4-5 శాతం పెరిగిన టోల్ చార్జీలు › 7
- నిన్నటి నుంచే అమల్లోకి..



# గ్రూప్-1 టాపర్లు ఒకే గదిలో!

- ఒకేచోట పరీక్ష రాసిన అభ్యర్థులకు 500 పైచిలుకు మార్కులు
- మూల్యాంకనంపై అనుమానాలెన్నో!
- రెండు హాల్ టికెట్ నంబర్ల తేడాతో 44 మందికి సేమ్ మార్కులు
- ఆన్సర్‌షీట్లు బయటపెట్టాలి:అభ్యర్థులు
- జ్యుడీషియల్ విచారణకు డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్‌లో భారీ కుంభకోణం జరిగిందా? పోస్టుకు ఇంత చొప్పున అమ్ముకున్నారా? కొంత మంది ఎంపికచేసిన వారిని ఒకే గదిలో పెట్టి పరీక్ష రాయించారా? తమకు కావాల్సిన వారికి ఇష్టారీతిన మార్కులు వేశారా? అంటే ఫలితాలను బట్టి చూస్తే అలాగే అనిపిస్తున్నది. గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను › 3వ పేజీలో

## రీవాల్యుయేషన్ చేయాలి

- గ్రూప్-1 నిర్వహణలో అన్నీ అవకతవకలే
- తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం
- సీఎం అశోక్‌నగర్ ఎందుకు రావడం లేదు?
- మీడియాతో బీఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి › 3

# జర్మనీ విద్యార్థినిపై లైంగికదాడి!

## హైదరాబాద్ నడిబొడ్డున మరో ఘోరం

- కూరగాయల మార్కెట్ చూపిస్తానని కారులో లిఫ్ట్
- నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి యువతిపై లైంగికదాడి
- కామాంధుడిని అరెస్ట్ చేసిన రాచకొండ పోలీస్



హైదరాబాద్ సిటీబ్యూరో/పహాడిషరీఫ్, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): ఎంఎంటీఎస్ రైలులో జరిగిన ఘోరాన్ని మరువకముందే హైదరాబాద్‌లో మరో లైంగికదాడి ఘటన చోటుచేసుకున్నది. కూరగాయల మార్కెట్లు చూపిస్తానంటూ నమ్మించి, కారులో లిఫ్ట్ ఇచ్చిన ఓ కామాంధుడు విదేశీ యువతిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. మీర్‌పేట్‌కు చెందిన మంగళగిరి శరత్ చంద్ర చౌదరి ఇటలీలోని మెస్సిన యూనివర్సిటీలో చదువుతున్నాడు. జర్మనీకి చెందిన అతని స్నేహితులు బాధిత యువతి, మరో యువకుడు మాక్సిమిలన్ కియువాన్లియులు ఇటీవల హైదరాబాద్‌కు వచ్చారు. శరత్‌చంద్ర ఇంట్లోనే వారు ఉంటున్నారు. సోమవారం సాయంత్రం యువతి, మాక్సిమిలన్ బయటకు వెళ్లారు. యాఖత్‌పురాకు చెందిన మహ్మద్ అబ్దుల్ అస్లాం(25) మార్కెట్లు చూపిస్తానని నమ్మించి వారికి కారులో లిఫ్ట్ ఇచ్చాడు. కారులో అప్పటికే ఐదుగురు మైనర్ బాలురు ఉన్నారు. వారంతా కాసేపు సిటీలో తిరిగారు. మామిడిపల్లిలో యువతి తప్ప అందర్నీ సెల్ఫీలు తీసుకోవాలని కారులో నుంచి అస్లాం దింపాడు. 100 మీటర్ల దూరంలోని నిర్మానుష్య ప్రాంతానికి కారు తీసుకెళ్లి, చంపేస్తానంటూ బెదిరించి › 3వ పేజీలో